


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :100 | మంగళవారం ఆగస్టు 04, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది: ఈటల



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని ఈటల రాజేందర్ ఆరోపణ.

యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శ.

2లో

## టీజీఎస్ ఆర్టీసీలో 1,743 ఉద్యోగాల ఎంపిక ఫలితాలు విడుదల




2లో

# రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు

## నిమ్స్ వైద్య బృందానికి సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు



నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు




## సహజీవనంలో ఉండే మహిళలకూ గృహ హింస చట్టం



2లో

## కావేరీ జలాల వివాదం..

### సుప్రీంకోర్టుకు విజయ్ ప్రభుత్వం



దిల్లీ: కావేరీ జలాల వివాదం పై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కావేరీ నీటిలో తమ వాటాను విడుదల చేయడంలో కర్ణాటక ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేసింది. పేజి 2లో ▶

## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం



- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో పక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల పక్రియ పూర్తి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి

రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే పక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల పక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని ఆయన పేర్కొన్నారు. పేజి 2లో ▶

# 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ'

## పనుల్లో వేగం పెంచండి: పవన్‌కల్యాణ్

- 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ' పనులు వేగవంతం చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశం.
- ఈ ఏడాది లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచన.
- డివిజన్‌ల వారీగా పనుల పురోగతి, మొక్కల నాటకం, మడ అడవుల విస్తరణపై సమీక్ష.
- తీరప్రాంత పర్యావరణ పరిరక్షణ, సముద్ర కోతల నివారణే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.
- గత రెండేళ్ల పురోగతికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని గుర్తుచేసిన పవన్.
- మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించే దిశగా కృషి చేసిన అధికారులకు అభినందనలు.

అమరావతి: తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, కోతల నివారణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పనుల్లో వేగం మరింత పెరగాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశిత లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ పనుల పురోగతిపై అటవీశాఖ ఉన్నతాధికారులతో పవన్ సమీక్షించారు.



2లో



## కాంగ్రెస్ నేతల దిగజారుడు విమర్శలు

### హరీష్ రావుపై క్షుద్రపూజల ఆరోపణలు దుర్మార్గం
### రేవంత్ కూడా ఇలాగే పూజలు చేస్తున్నారేమో
### మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

తెలంగాణ భవన్ ఉద్యమాల వేదిక ..పోరాటానికి ప్రతిరూపమైన వేదిక.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అనే కాంగ్రెస్ నేతల పిచ్చి ఆరోపణలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తోందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ పిచ్చోడికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కేసీఆర్ అంటుంటారు. కాంగ్రెస్ నేతలు క్షుద్ర పూజలు అంటూ హరీశ్ రావు మీద వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. పేజి 2లో ▶



## జగన్ కళ్లలో ఆనందం కోసమే వైకాపా నేతల ఘోరాలు:

అమరావతి: వైకాపా నేతలు రాష్ట్రంలో చేస్తున్న అలజడులను చూసి ప్రజలు ఛీకొడుతున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లాలో వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షి వ్యవహరించిన తీరుపై మంత్రి ఓ వీడియో విడుదల చేశారు.

**వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షి వీరంగం**

వైకాపాలో నేతలు కొనసాగాలంటే అరాచకాలు చేయాలని.. జగన్ కళ్లలో ఆనందం కోసమే ఘోరాలు చేస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. ఆ పార్టీ నేతలకు చట్టం అంటే భయం లేదని మండిపడ్డారు. దళితుల ఇంటిపై దాడికి పాల్పడి అరాచకం సృష్టించిన నేపథ్యంలో ఎమ్మెల్యే విరూపాక్షిని వైకాపా నుంచి సస్పెండ్ చేయాలని పార్థసారథి డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి అప్పలరాజు పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి



కాశీబుగ్గ: వైకాపా నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఒక రోజు పోలీస్ కస్టడీకి పలాస జూనియర్ సివిల్ జడ్జి అనుమతిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో గతనెల 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతి చెందిన విషయం విదితమే. ఈ కేసులో అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ, సిద్ధార్థ త్యాడీలను పోలీసులు అరెస్టు చేయగా బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న అప్పలరాజును అరెస్టు చేయగా ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా అంపోలులోని జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ క్రమంలో పలాస పోలీసులు అప్పలరాజు కస్టడీకి పిటిషన్ వేయగా ఒక రోజు అనుమతిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు విచారించే అవకాశముంది.

## కాంగ్రెస్ నేతల ఆరోపణలు..

### లీగల్ నోటీసులు పంపిన హరీశ్‌రావు




హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపారు. హరీశ్‌రావుపై నిరాధార ఆరోపణలు చేశారని.. ప్రతిష్ఠకు భంగం కలిగించారని అందులో పేర్కొన్నారు. హరీశ్‌రావు క్షుద్రపూజలు చేశారని అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన న్యాయవాది ద్వారా హరీశ్ లీగల్ నోటీసులు పంపించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం ఆగస్టు 04, 2026

# సంపాదకీయం

## సాక్ష్యంగా నిలవడం కూడా ఒక ప్రతిఘటనే!

భారతీయ సమకాలీన సాహిత్యంలో కె. సచ్చిదానందన్ ఒక విశిష్ట స్వరం. ఆయన మలయాళం, ఇంగ్లీషు భాషల్లో రాస్తారు. కవి, విమర్శకుడు, అనువాదకుడు, నాటకకర్త. ముప్పైకి పైగా కవితా సంపుటాలను వెలువరించారు. ప్రజాస్వామ్యం, మానవ స్వేచ్ఛ, ప్రకృతి, సాంస్కృతిక వైవిధ్యం వంటి అంశాలు ఆయన కవిత్వంలో నిరంతరం ప్రతిధ్వనిస్తాయి. ఈ ఇంటర్వ్యూలో సచ్చిదానందన్



యుద్ధాలు, కృత్రిమ మేధస్సు, పర్యావరణ సంక్షోభం, క్షీణిస్తున్న ప్రజాస్వామిక విలువల మధ్య కవిత్వం పాత్రను లోతుగా విశ్లేషించారు. సాంకేతికత ప్రపంచాన్ని ఎంతగా మార్చినా, మనిషిలోని కరుణను, జ్ఞాపకాన్ని, ఊహాశక్తిని, సత్యాన్వేషణను సజీవంగా ఉంచేది కవిత్వమేనని హృద్యంగా చెప్పారు. సినారె విశ్వంభర పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనతో ఈ ప్రత్యేక ముఖాముఖి.

మీరు తరచుగా కవిత్వాన్ని 'స్వరం లేనివారికి స్వరం ఇవ్వడం'గా నిర్వచిస్తారు. ప్రచార యంత్రాంగం, తప్పుడు సమాచారం, కోలాహలంతో నిండిన ఈ కాలంలో కవిత్వం ఇంకా సత్యాన్ని కాపాడగలదా?

మన కాలంలో కవిత్వం నిర్వర్తించాల్సిన ప్రధాన బాధ్యతల్లో ఒకటి వినిపించని స్వరాలను వినిపించడం, కనిపించని వాస్తవాలను కనిపించేలా చేయడం. అణగారినవారికి స్వరమవడం ద్వారా కవిత్వం ప్రజాస్వామ్యాన్ని మరింత సజీవంగా చేస్తుంది. నిజమే, కవిత్వం ఒక్కటే సమాజాన్ని మార్చలేదు. రాజకీయ, ఆర్థిక, వ్యవస్థాగత మార్పులు కూడా అవసరం. అయినప్పటికీ అబద్ధాల కోలాహలం, మీడియా విక్రయించే అర్ధసత్యాలు, ప్రయోజనాల కోసం సృష్టించబడే అసత్యాల మధ్య సత్యాన్ని నిలబెట్టే నైతిక శక్తిగా కవిత్వం మరింత అవసరమవుతోంది. అది కేవలం సత్యాన్ని చెప్పడమే కాదు, అసత్యాన్ని బహిర్గతం చేయాలి.

ఇప్పటికీ ప్రజా చైతన్యాన్ని ప్రభావితం చేసే శక్తి కవిత్వానికి ఉందా?

కవిత్వం ఒక్కటే ప్రపంచాన్ని మార్చగలదని నమ్మను. అలా అయితే శతాబ్దాలుగా న్యాయం కోసం స్వరం వినిపించిన కవుల కారణంగా ప్రపంచం ఇప్పటికే మారిపోయి ఉండేది. కానీ కవిత్వం మనుషులను మారుస్తుంది. అది ఇతరుల బాధలను అర్థం చేసుకునే సున్నితత్వాన్ని పెంచుతుంది. సత్యం పట్ల దాహాన్ని, న్యాయబద్ధమైన ప్రపంచం పట్ల ఆకాంక్షను మనసుల్లో నాటుతుంది. ఈ సున్నితత్వం మనుషులకే పరిమితం కాదు. చెట్లు, పక్షులు, జంతువులు, నదులు, కొండలు, ప్రకృతి ప్రపంచం మొత్తంపట్ల మన అనుబంధాన్ని మరింత గాఢం చేస్తుంది.

యుద్ధకాలంలో రాజకీయ ప్రసంగాలు, దౌత్య చర్చలు చేయలేని పనిని కవిత్వం ఏమి చేయగలదు? హింస, జాతీయవాదం, ద్వేషానికి వ్యతిరేకంగా అది ప్రతిఘటనగా మారగలదా?

సాక్ష్యంగా నిలవడం కూడా ఒక ప్రతిఘటనే! కవి తాను చూసిన సత్యాన్ని నిజాయితీగా చెప్పినప్పుడు అది అసత్యానికి వ్యతిరేకంగా నిలిచే శక్తిగా మారుతుంది. కులం, మతం, జాతి, వర్గం, లింగం, జాతీయత పేరుతో ఏర్పడే అన్ని రకాల ఆధిపత్యాలను కవిత్వం ప్రశ్నిస్తుంది. కవిత్వం సత్యం పక్షాన, న్యాయం పక్షాన, మానవ గౌరవం పక్షాన నిలిచే ఒక సృజనాత్మక ప్రతిఘటన. అది చరిత్రను నమోదు చేయడమే కాదు, చరిత్రలోని అన్యాయాలను ప్రశ్నించే ధైర్యవంతమైన స్వరంగా కూడా నిలుస్తుంది.నేడు యుద్ధాలు ప్రత్యక్షం అనుభవంగా కంటే తెరల ద్వారా, అల్గారిథమ్ ద్వారా ఎక్కువగా తెలుస్తున్నాయి. అలాంటి సమయంలో కవులు ఎలా స్పందించాలి?కవులు ఆయుధాలు ఎత్తుకోవాల్సిన అవసరం లేదు. కానీ 'కవిత్వం' మనుషుల్లో, వారి మనసుల్లో యుద్ధం పట్ల వ్యతిరేకతను పెంచగలదు. గాజాపై ప్రపంచవ్యాప్తంగా రాయబడిన కవితలను చూడండి. వాటిలో ఆగ్రహం ఉంది, కరుణ ఉంది, ముఖ్యంగా అమాయక చిన్నారుల పట్ల ప్రేమ, బాధ ఉన్నాయి. ఇలాంటి కవితలు గణాంకాల వెనుక దాగి ఉన్న మనుషులను మన ముందుకు తీసుకొస్తాయి. అవి పాఠకుల హృదయాలను కరిగిస్తాయి, అణచివేతపై ఆగ్రహాన్ని రగిలిస్తాయి, బాధితుల పట్ల సంఘీభావాన్ని పెంచుతాయి. అల్గారిథమ్‌లు సంఖ్యలను చూపిస్తే, కవిత్వం ఆ సంఖ్యల వెనుక జీవితాలను చూపిస్తుంది.

కృత్రిమ మేధస్సు (ూా×)ను మీరు సాహిత్యానికి ముప్పుగా చూస్తారా?

**ఎడిటర్ చైతన్య**

## రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి 1 కోటి బీమా చెక్కు.. అందజేసిన డీజీపీ సివి ఆనంద్

హైదరాబాద్, జూలై 03: జన తెలంగాణ




విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై అనంతరం మృతిచెందిన మల్కాజిగిరి కమిషనరేట్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వి. చరణ్‌కుమార్ (పీసీ-8968) కుటుంబ సభ్యులకు డీజీపీ సి.వి. ఆనంద్ రూ.1 కోటి బీమా చెక్కును అందజేశారు. మల్కాజిగిరి కమిషనరేట్ 2018 బ్యాచ్‌కు చెందిన చరణ్‌కుమార్ ఈగల్ ఫోర్స్‌లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. 2025 సెప్టెంబర్ 22-23 తేదీల అర్ధ రాత్రి విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా మహారాష్ట్రలోని దేవార్కర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కుడికాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. మొదట స్థానికంగా ప్రథమ చికిత్స అందించిన అనంతరం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనల మేరకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించగా, చికిత్స అనంతరం 2025 అక్టోబర్ 28న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికే అకస్మాత్తుగా కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మళ్లీ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు.కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ షాండిల్య, ఎస్పీ రఘువీర్, అదనపు ఎస్పీ కృష్ణమూర్తి తదితర అధికారులు ఎస్‌బీఐతో సమన్వయం చేసి బీమా క్లెయిమ్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కాంగ్రెస్ నేతల దిగజారుడు విమర్శలు

మొదటి పేజీ తరువాయి

ఇది రాజ్యాంగం ప్రసాదించిన విలువలను కించపరచడమే.. కాంగ్రెస్ నేతలు అత్యంత నీచానికి పాల్పడు తున్నారు.. కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా రేవంత్ హయాంలో గాంధీ భవన్‌ను బూతుల అడ్డాగా మార్చారు. గాంధీ వచ్చి కూర్చున్న భవన్‌ను అపవిత్రంగా మార్చారన్నారు. సెక్యులరిజం భావనను కాంగ్రెస్ నేతలు అపహాస్యం చేస్తున్నారు. హరీష్ రావు క్షుద్ర పూజలు చేశారు అని అసత్యపు ప్రచారం చేస్తున్నారు. హిందువులను అగౌరవ పరుస్తున్నారు.. శివతత్వాన్ని అవమాన పరుస్తున్నారని దాసోజు శ్రవణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ మేలు కోసం కేసీఆర్ చండీ యాగం చేశారు. ప్రజలు చెడిపోవడం కోసం పూజలు ఎన్నడూ చేయలేదు. ఎన్టీఆర్ మీద కూడా శవపూజ చేశారని ఇలాంటి వారే దుష్ప్రచారం చేశారు. హరీశ్ రావు అనేక అంశాల మీద ప్రభుత్వం పై పోరాడుతున్నారు. అందుకే హరీష్ రావు మీద కక్ష గట్టి అడ్డమైన ఆరోపణలు చేస్తున్నారు. హరీష్ రావు శివమొగ్గ ముఖంబికా ఆలయాన్ని సందర్శించుకుంటే క్షుద్ర పూజలు చేసినట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ముఖాంభికా దేవి ఎవరు.. ? శక్తి స్వరూపిణి ..అమ్మ వారిని రాజకీయాలకు వాడుకుంటున్న కాంగ్రెస్ నేతల నోళ్లు పడిపోతాయని దాసోజు హెచ్చరించారు.రేవంత్ రెడ్డే అద్దంకి, సామ రామ్మోహన్ రెడ్డితో క్షుద్ర పూజలు అని మాట్లాడిస్తున్నారు. శివమొగ్గ ఆది శంకరాచార్యులు తిరగాడిన అత్యంత పవిత్ర ప్రాంతం.. తమిళనాడు సీఎం విజయ్ కాంగ్రెస్ తో ఉన్నారు.. ఆయన కూడా ముకాంబికా దేవాలయం వెళ్లారు.. విజయ్ కూడా క్షుద్ర పూజలు చేశారా ..? అని దాసోజు శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, సిద్దరామయ్య ,శివకుమార్ కూడా అనేక గుడులు తిరుగుతున్నారు.. వాళ్లు కూడా క్షుద్రపూజలు చేస్తున్నారా..? రేవంత్ కూడా క్షుద్ర పూజలు చేస్తున్నారని ప్రచారం ఉంది.. ఉత్తమ్ ,భట్టి ల ప్రభావం తగ్గించేందుకు రేవంత్ రెడ్డి కూడా క్షుద్ర పూజలు చేశారని అనగలం.. రేవంత్ క్షుద్ర పూజలు చేశారు కనుకే 2034 దాకా సీఎం గాఉంటానని అంటున్నారా ? ?హరీష్ రావు పై క్షుద్ర పూజల ఆరోపణలు చేసినందుకు రేవంత్ రెడ్డి ,మహేష్ కుమార్ గౌడ్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాని దాసోజు డిమాండ్ చేశారు. తొండల భాష ,పేగుల భాష నుంచి క్షుద్ర పూజల స్థాయికి దిగజార్చారు. ప్రజలతోనే కాదు అమ్మ వారితో పెట్టుకున్నారు. ఇక వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. శాస్త్రీయ దృక్పథాన్ని మరిచి క్షుద్ర పూజలు అని చిల్లరమల్లర మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు తమ పార్టీ స్థాయిని దిగజార్చారన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు సంబంధిత చట్టబద్ధ సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్హమైన ప్రతిపాదనను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పులో పేర్కొన్న అంశాలను ప్రస్తావించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గతంలో చట్టబద్ధంగా పర్యావరణ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు ఆ రక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పరిశీలనలో ఉన్న దరఖాస్తులను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. గతంలో తిరస్కరణకు గురైన ప్రతిపాదనలను ప్రాజెక్టులవారీగా సమగ్రంగా పరిశీలించి, సాంకేతిక, విధానపరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం చట్టపరంగా అవకాశం ఉన్నచోట తిరిగి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులపై సుదూర ప్రభావం చూపగల ఈ తీర్పు వెలువడటం వెనుక తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించేందుకు నిరంతరంగా సాగించిన న్యాయపోరాటం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ తీర్పులోని న్యాయసూత్రాలను లోతుగా అధ్యయనం చేసి, రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టుకు అవి ఏ విధంగా వర్తిస్తాయో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణలో అంతర్రాష్ట్ర విభాగం అత్యంత కీలకమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ విభాగాన్ని తగిన సాంకేతిక, పర్యావరణ, న్యాయ నిపుణులతో మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ హరిత ట్రిబ్యునల్?ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు, చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ వాదనను శాస్త్రీయ ఆధారాలు, సమగ్ర పత్రాలతో బలంగా వినిపించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. రతి ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి చరిత్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అసలు పర్యావరణ అనుమతులు, ఆ తర్వాత ప్రాజెక్టు పరిధిలో చోటుచేసుకున్న మార్పులు, రీడిజైన్, విస్తరణ, ప్రాజెక్టు ప్రాంత మార్పు, పెండింగ్ దరఖాస్తులు, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కేసులు, పాటించాల్సిన నిబంధనలు, జరిమానాలు ఉంటే వాటి వివరాలు?ఇలా ప్రతి అంశాన్ని ఒకే సమగ్ర దస్త్రంలో పొందుపరచాలని ఆదేశించారు. పర్యావరణ అనుమతుల సాధనకు మంత్రి దశలవారీ కార్యాచరణను నిర్దేశిరచారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, అందుబాటులో ఉన్న పత్రాలు, రికార్డులన్నింటినీ ఏడు రోజుల్లో సమీకరించాలని ఆదేశించారు. నవీకరించిన పర్యావరణ అధ్యయనాలు, నిబంధనల అమలు నివేదికలు, భూ రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఇతర అవసరమైన దస్త్రాలను 30 రోజుల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన పరిపాలనా పక్రియతోపాటు దరఖాస్తుల తయారీ, పరిశీలన, సమర్పణకు సంబంధించిన దశలను 60 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. చట్టబద్ధ విధానాలు, సంబంధిత సంస్థల పరిశీలనకు లోబడి సాధ్యమైన ప్రతి ప్రాజెక్టుకు ఆరు నెలల్లో పర్యావరణ అనుమతులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని, ప్రతి నెలా ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. నిర్ణీత గడువుల అమలులో అలసత్వం, నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేదని స్పష్టం చేశారు. ర్యావరణ ప్రభావ అధ్యయనాలు, పునరావాస?పునర్నిర్మాణ ప్రణాళికలు, అటవీ అనుమతుల దస్త్రాలు, భూసేకరణ రికార్డులు, న్యాయస్థానాల్లో దాఖలు చేయాల్సిన కౌంటర్ అఫిడవిట్ల తయారీలో ఏ చిన్న లోపం ఉన్నా మొత్తం అనుమతుల పక్రియ ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి పత్రం సాంకేతికంగా, న్యాయపరంగా లోపరహితంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రాజెక్టు డిజైన్లలో గణనీయమైన మార్పులు చేపట్టే ముందే పర్యావరణ, అటవీ, పునరావాసం, భూసేకరణ, పరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలను ముందుగానే పాటించడం ద్వారా న్యాయపరమైన వివాదాలను నివారించవచ్చని, అదే సమయంలో రైతులు, భూ యజమానులు, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి పరిధిలో భూములు, జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం?ఈ మూడింటి మధ్య సమతుల్యత ఉండేలా ప్రాజెక్టుల కార్యాచరణ కొనసాగాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టును ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పంప్‌హౌస్‌ను పూర్తిస్థాయిలో నిర్వహణకు సిద్ధంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు. పంపులను వినియోగంలోకి తీసుకొచ్చే సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుగానే తనిఖీలు, పరీక్షలు, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను?ఎస్‌ఓపీలను?కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువ వ్యవస్థలను ఇంజినీరింగ్ బృందాలు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. నీటి స్వేచ్ఛాయుత ప్రవాహానికి అడ్డుగా

ఉన్న అవరోధాలను గుర్తించి, అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న కాలువ తవ్వకాలు, గట్ల తొలగింపు లేదా కోత అవసరాలు, నీటి విడుదల కేంద్రాలు, గ్రామాల మధ్య అనుసంధానం, రహదారి క్రాసింగ్‌లు, ప్రజల రాకపోకలకు అవసరమైన వంతెనలు తదితర అంశాలన్నింటినీ ఈ తనిఖీల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం ప్రధాన ప్రాధాన్యం అత్యంత కీలకమైన అవరోధాలను తొలగించి, సాధ్యమైనంత త్వరగా నీటిని తరలించగల సామర్థ్యంతో ప్రధాన కాలువల వ్యవస్థను సిద్ధం చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. సీతారామ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అధ్యయనాలు, పర్యావరణ పత్రాలను ఏమాత్రం ఆలస్యం లేకుండా నవీకరించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత అనుమతి లేదా న్యాయపరమైన ఆమోదం లభించిన వెంటనే పనులను పునఃప్రారంభించేందుకు వీలుగా చేపట్టాల్సిన ప్యాకేజీలకు సంబంధించిన ఇంజినీరింగ్ ప్రణాళికలు, అంచనాలు, టెండర్ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

## 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ'

### పనుల్లో వేగం పెంచండి: పవన్‌కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

డివిజన్లవారీగా నిర్దేశించిన లక్ష్యాలు ఎంత వరకు పూర్తి చేశారు? ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు? ఈ ఏడాది మడ అడవులు ఎంత విస్తీర్ణంలో నాటనున్నారు? తదితర వివరాలను అంశాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్యసాధనలో భాగంగా గత రెండేళ్లలో సాధించిన పురోగతికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిన అంశాన్ని పవన్ గుర్తు చేశారు. మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించేందుకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.

## టీజీఎస్ ఆర్టీసీలో 1,743 ఉద్యోగాల ఎంపిక ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల ఎంపిక ఫలితాలను తెలంగాణ పోలీసు నియామక మండలి (౧ఙూ=దీ) సోమవారం విడుదల చేసింది. గతేడాది సెప్టెంబర్ 17న మొత్తం 1743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా.. మొత్తం 1604 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ మేరకు వెబ్‌సైట్‌లో ఓ నోట్‌ను విడుదల చేసింది. 1000 డ్రైవర్ పోస్టులకు 894మంది ఎంపిక కాగా.. 743 శ్రామిక్ పోస్టులకు 710మంది ఎంపికయ్యారు. డ్రైవర్ పోస్టుకు సంబంధించిన డ్రైవింగ్ టెస్ట్ మార్కుల షీట్‌లు అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది.

సెలక్షన్ జాబితాలు, అన్ని కేటగిరీల వారీగా కటాఫ్ మార్కులను తమ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు బోర్డు తెలిపింది. తుది నియామకం అభ్యర్థుల క్యారెక్టర్, ప్రవర్తన వెరిఫికేషన్, వైద్య పరీక్షల్లో అర్హత సాధించడంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. ఆగస్టు 7న ఉదయం 8గంటల నుంచి 11వ తేదీ అర్ధరాత్రి వరకు డిజిటల్ రూపంలో అటెస్టేషన్ ఫారం నింపాల్సి ఉంటుందని తెలిపింది. ఆగస్టు 17న మూడు కాపీల అటెస్టేషన్ ఫారాలు, సంబంధిత ధ్రువపత్రాలను ఆయా పోలీస్ జిల్లా, కమిషనరేట్ కార్యాలయాల్లో సమర్పించాలని బోర్డు ఛైర్మన్ వీవీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## సహజీవనంలో ఉండే మహిళలకూ గృహ హింస చట్టం

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. సహజీవనంలో ఉండే మహిళలకు కూడా గృహ హింస, వరకట్న వేధింపుల నిరోధక చట్టం (సెక్షన్ 49ూూ) వర్తిస్తుందని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. వివాహం చేసుకోకపోయినా, పెళ్లి లాంటి బంధంతో కలిసి ఉండే మహిళలపై జరిగే హింస కూడా తీవ్రమైనదేనని ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

గృహ హింస నుంచి రక్షణ కల్పించడంలో చట్టబద్ధంగా వివాహం చేసుకున్న మహిళకు, సహజీవనం చేస్తూ.. వివాహం తరహా సంబంధంలో ఉన్న మహిళకు మధ్య వ్యత్యాసం చూపడం సరికాదని అభిప్రాయపడింది. ఇది రాజ్యంగ విరుద్ధమని, దేశంలోని ప్రతి వ్యక్తికి చట్టం సమాన రక్షణ కల్పిస్తుందన్న ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. అయితే, వివాహం చేసుకునే ఉద్దేశంతో సహజీవనం చేసే వారికి మాత్రమే ఈ తీర్పు వర్తిస్తుందని స్పష్టం చేసింది.

## కావేరీ జలాల వివాదం.. సుప్రీంకోర్టుకు విజయ్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ , కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ జారీ చేసిన ఆదేశాల ప్రకారం జలాలను విడుదల చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరింది.

తమిళనాడుకు 15 రోజుల పాటు రోజూ 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ నదీజలాల నిర్వహణ అథారిటీ జులై 28న కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. కావేరీ బేసిన్‌లోని నీటి లభ్యత, వర్షపాత పరిస్థితులను సమీక్షించిన తర్వాత ఈ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన కరవు పరిస్థితులు నెలకొనడంతో.. తమిళనాడుకు కావేరీ జలాల విడుదలను వ్యతిరేకిస్తూ అక్కడి రైతులు, కన్నడ సంఘాలు నిరసనలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ సర్కార్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

కావేరీ నదీ జలాలు జూన్ 12 నాటికి రాష్ట్రానికి చేరాల్సి ఉన్నప్పటికీ ఇంకా చేరలేదని డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎంకే స్టాలిన్ (వీఖ ళ్ఖశ్రీఱఅ) పేర్కొన్నారు. రాష్ట్ర రైతుల డిమాండ్లు నెరవేర్చకపోతే నిరసనలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విషయంపై విజయ్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రంలో తన సినిమా ప్రదర్శనను నిలిపివేయకుండా ఉండడం కోసం రైతుల జీవితాలను పణంగా పెడుతున్నారని ఆరోపించారు.

## మూడేళ్లలో వెయ్యి రోబోటిక్ సర్జరీలు.. 'నిమ్స్' రికార్డు

హైదరాబాద్: పేదలకు ప్రపంచస్థాయి రోబోటిక్స్ శస్త్రచికిత్సలను అందిస్తున్న నిమ్స్ ఆస్పత్రి రికార్డు సృష్టించింది. కేవలం మూడేళ్లలో వెయ్యి మందికి ఈ సర్జరీలు దిగ్విజయంగా పూర్తిచేసినట్లు ప్రకటించింది. 2023 ఆగస్టు 7న నిమ్స్‌లో తొలి రోబోటిక్ శస్త్రచికిత్స నిర్వహించగా.. నేటికి వెయ్యి పూర్తయ్యాయి. వీటిలో యూరాలజీ విభాగంలో 590, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ 248, సర్జికల్ ఆంకాలజీలో 162 సర్జరీలు నిర్వహించినట్లు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. ఏడాది నుంచి 80 ఏళ్ల వయసు గల వారికి వైద్యులు ఈ చికిత్సలు అందించారు. క్లిష్టమైన రాడికల్ సిస్టెక్టమీ, రాడికల్ ప్రోస్టెక్టమీలతోపాటు.. ఐదుగురికి ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలను సైతం రోబోటిక్ విధానంలో నిర్వహించినట్టు నిమ్స్ డైరెక్టర్ తెలిపారు. వీటిలో సుమారు 90 శాతం శస్త్రచికిత్సలను ఆరోగ్య శ్రీ, సీఎంఆర్‌ఎఫ్ పథకాల కింద పూర్తి ఉచితంగా చేశామన్నారు. నాణ్యమైన వైద్య సేవలు పొందే హక్కును ఆర్థిక పరిస్థితులు కాలరాయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. అతి తక్కువ సమయంలోనే వెయ్యి రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసిన నిమ్స్ వైద్యులు, సిబ్బంది, టెక్నీషియన్లను సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు.

## అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది: ఈటల

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఆ పార్టీ పట్ల రాష్ట్రంలో వ్యతిరేకత ఉందని.. మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. హైడ్రా.. ప్రజల ఇళ్లు కూల్చే సంస్థగా ముద్ర పడిందని ఆక్షేపించారు. 95 శాతం ప్రజలు దీనికి భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. నగరంలో అనేక చెరువులు, కుంటలు మాయమయ్యాయని.. వాగులు, డ్రైనేజీలు కెమికల్ వేస్ట్‌గా మారిపోయాయని విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న కొత్తకాలనీలు చెరువు పక్కన ఉంటే దుర్గంధం అవుతున్నాయని ఆక్షేపించారు.

## నిమ్స్‌లో వెయ్యి మంది పేషెంట్లకు రొబోటిక్ సర్జరీలు

### డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ

నిమ్స్ హాస్పిటల్ మరో ఘనతను సాధించింది. రెండున్నర సంవత్సరాల వ్యవధిలోనే నిమ్స్ హాస్పిటల్‌లో 1,000 రొబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని కలిసిన డాక్టర్ రాహుల్ దేవరాజ్, నిమ్స్ సాధించిన ఈ ఘనతను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్‌తో పాటు రొబోటిక్ సర్జరీల్లో భాగస్వాములైన డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఇటీవలే నిమ్స్‌లో 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తవడం, ఇప్పుడు 1,000 రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవడం ప్రభుత్వ వైద్యరంగ సామర్థ్యానికి నిదర్శనమని మంత్రి అన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిమ్స్, దేశంలోనే ప్రముఖ అవయవ మార్పిడి కేంద్రాల్లో ఒకటిగా నిలిచిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సేవలను మరింత విస్తరిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌తో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో కూడా రొబోటిక్ సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న కొత్త టిమ్స్ హాస్పిటళ్లతో పాటు గాంధీ, కొత్త ఉస్మానియా హాస్పిటల్‌లోనూ అత్యాధునిక రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేసి, ప్రపంచ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ రంగంలోనే అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. డాక్టర్ రాహుల్ దేవరాజ్ మాట్లాడుతూ.. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన వెయ్యి రొబోటిక్ సర్జరీల్లో యూరాలజీ విభాగంలో 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో 248, సర్జికల్ ఆంకాలజీ విభాగంలో 162 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి ప్రభుత్వ పథకాల ద్వారా రోగులకు పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషమని తెలిపారు. దీంతో ఖరీదైన రొబోటిక్ సర్జరీలను కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగలిగామని చెప్పారు. ఈ విజయానికి యూరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియా విభాగాలు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందం, ఇతర సహాయక విభాగాల సమిష్టి కృషి కారణమని డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. రాష్ట్రంలో ఆధునిక వైద్య సేవల బలోపేతానికి నిరంతరం సహకరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ దేవరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించే దిశగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టం చేసి అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి



హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ

**• డిజిటల్ గవర్నెన్స్, సైబర్ భద్రత, డేటా సెంటర్లపై విస్తృత చర్చ.**

**• టి-ఫైబర్ పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.**

హైదరాబాద్, ఆగస్టు 03: రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన డిజిటల్--ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. సమావేశంలో డిజిటల్ ఇండియా -- వికసిత్ భారత్--2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

**టి-ఫైబర్ పై సమీక్ష**

అనంతరం టి-ఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విస్తరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. టి-ఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, ప్రపంచ బ్యాంక్ డిజిటల్--ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్

# ప్రజా ప్రభుత్వంలో సింగరేణికి కొత్త ఊపిరి

**వేలంలో మణుగూరు పీకేఓసీ-2 డిప్ సైడ్ సింగరేణికి దక్కడం చారిత్రక విజయం**

**మొన్న నైనీ ప్రారంభించాం, నిన్న తాడిచర్ల-2 బ్లాక్ కు మైనింగ్ లీజు సంపాదించాం**

**నేడు మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్‌ను సింగరేణికి దక్కేలా చూశాం**

**నెల వ్యవధిలో సింగరేణికి రెండు చారిత్రక విజయాలు నమోదు**

**మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ నుంచి ఏటా 6 మిలియన్ల చొప్పున 20 ఏళ్లు 120 మిలియన్ టన్నుల జీ-8 నాణ్యమైన బొగ్గు వెలికితీతకు అవకాశం**

**2 వేల మంది ఉపాధికి భద్రత..**

**మణుగూరు ఏరియాకు మరో 20 ఏళ్ల భరోసా**

**సింగరేణి భవిష్యత్, తెలంగాణ ఇంధన భద్రతే మా ప్రాధాన్య అంశాలు**

**కోయగూడెం-3, సత్తుపల్లి-3 బ్లాక్ లను సాధించడమే తదుపరి లక్ష్యం**

**సింగరేణి మరింతగా విస్తరించేలా పూర్తి సహకారం**

**ప్రజా ప్రభుత్వ కృషితో మరో విజయగాథ**



హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ

తొలిసారిగా వేలంలో పాల్గొని మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణి దక్కించుకోవడంపై అమెరికా నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క

ప్రజా ప్రభుత్వంలో సింగరేణి పరిరక్షణ, విస్తరణతోపాటు రాష్ట్ర ఇంధన భద్రతను సుస్థిరం చేయాలన్న సంకల్పంతో గత 30 నెలలుగా అవిశ్రాంతంగా చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తూ సింగరేణికి కొత్త ఊపిరి లభిస్తోందని, ఈ రోజు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో మణుగూరు ఏరియా అస్తిత్వానికి అతి కీలకమైన పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం చారిత్రక విజయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క అభివర్ణించారు.

తెలంగాణ ప్రజల ఆస్తి అయిన సింగరేణిని కాపాడుకోవడానికి కొత్త బ్లాక్‌లను దక్కించుకోవాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు.. సింగరేణికి అందిస్తున్న సహకారం వల్లే ఈ రోజు ఈ విజయం సాధ్యమైందన్నారు.

అసలు ప్రారంభం అవుతుందా లేదా తెలియని స్థితిలో ఉన్న ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌కు అనుమతులు సాధించేందుకు తానే ఒడిశాకు వెళ్లి అక్కడి ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలిసి ఒప్పించానని, ఫలితంగా ఈ రోజు 36 ఏళ్ల పాటు సంస్థకు బలమైన పునాది వేసే నైనీలో బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు.

అదే సమయంలో 2013 లో యూపీఏ హయాంలో మైనింగ్ అనుమతులు జారీ చేసిన తాడిచర్ల -2 బొగ్గు బ్లాక్‌ను గత బీఆర్ఎస్ పాలకులు విస్మరిస్తే తాము అధికారంలోకి వచ్చాక కేంద్రంతో సంప్రదింపులు జరిపి గత నెల రెండో వారంలో మైనింగ్ లీజులు జారీ చేయించామని తెలిపారు. ఈ గని ద్వారా 336 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను 45 ఏళ్ల పాటు వెలికితీయడానికి అవకాశం ఉంటుందన్నారు.

తాజాగా ఈరోజు (సోమవారం) కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన వేలంలో సింగరేణి పాల్గొని మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ ను దక్కించుకుందని, గత పాలకులు సింగరేణి సంస్థను వేలంలో పాల్గొనకుండా నిరోధించి మన రాష్ట్రంలోని విలువైన బొగ్గు బ్లాక్‌లను వారి అస్మదీయులకు కట్టబెట్టే కుట్రలు చేశారని, తాము సింగరేణి మనుగడ కోసం వేలంలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వడం వల్లే ఈ రోజు సింగరేణికి దాదాపు 12 ఏళ్ల తర్వాత వేలంలో ఒక బ్లాక్ దక్కిందని తెలిపారు. ఇది ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో నమోదైన ప్రజా విజయంగా అభివర్ణించారు.

గత నెల రోజుల వ్యవధిలో సింగరేణిలో నమోదైన రెండో అతి పెద్ద విజయంగా పేర్కొన్నారు. మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ గనితో 120 మిలియన్ టన్నుల నాణ్యమైన జీ-8 గ్రేడ్ బొగ్గును వెలికితీయొచ్చని, ఏటా 6 మిలియన్ టన్నుల చొప్పున 20 ఏళ్ల పాటు బొగ్గును మన విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు.

మరీ ముఖ్యంగా, సింగరేణిలో అత్యంత కీలకమైన ఏరియాల్లో ఒకటైన మణుగూరు ఏరియా అస్తిత్వాన్ని పరిరక్షించడంలో ఈ బ్లాక్ కీలక పాత్ర పోషించనుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 2 వేల మందికి పైగా కార్మికులకు దీర్ఘకాలిక ఉపాధి భద్రత లభించడమే కాకుండా, మణుగూరు ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఈ బ్లాక్‌లోని నాణ్యమైన బొగ్గు నిల్వల ద్వారా రాబోయే 20 సంవత్సరాల పాటు తెలంగాణ విద్యుత్ అవసరాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేయడంతో రాష్ట్ర ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో సింగరేణి ప్రయోజనాల పరిరక్షణలో తగిన చొరవ చూపకపోవడం వల్ల కోయగూడెం-3 సత్తుపల్లి--3 వంటి కీలక బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్ సంస్థలకు వెళ్లిపోయాయని ఆయన విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మాత్రం సింగరేణి ప్రయోజనాలనే కేంద్రబిందువుగా తీసుకుని ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటోందని స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేయడం, కొత్త బొగ్గు నిల్వలను సంస్థకు అందించడం, ఉద్యోగ భద్రతను పెంపొందించడం, తెలంగాణ విద్యుత్ అవసరాలకు దీర్ఘకాలికంగా బొగ్గు సరఫరా భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ దక్కడంపై సింగరేణి యాజమాన్యానికి, కార్మిక సంఘాల నాయకులకు, కార్మికులందరికీ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో గతంలో ప్రైవేట్ పరమైన కోయగూడెం -3 బ్లాక్, సత్తుపల్లి -3 బ్లాక్‌ల ను కూడా సింగరేణికి దక్కేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేవలం మన రాష్ట్రానికే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ బొగ్గు గనుల సాధన, ఇతర క్రిటికల్ మినరల్స్ అన్వేషణలోనూ సింగరేణి విస్తరించడానికి కార్యచరణ ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళుతున్నదని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులు

హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం రోజు అధికారుల సమక్షంలో ప్రజావాణి ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించబడింది:

జీహెచ్‌ఎంసీ కమిషనర్
అదనపు కమిషనర్ (పరిపాలన), జీహెచ్‌ఎంసీ
అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం), జీహెచ్‌ఎంసీ
ప్రధాన నగర ప్రణాళికాధికారి, జీహెచ్‌ఎంసీ
ప్రధాన ఇంజనీర్, జీహెచ్‌ఎంసీ
ప్రధాన పశువైద్యాధికారి, జీహెచ్‌ఎంసీ
సంయుక్త కమిషనర్ (రెవెన్యూ), జీహెచ్‌ఎంసీ
ప్రధాన వైద్య మరియు ఆరోగ్య అధికారి, జీహెచ్‌ఎంసీ

జోన్‌ల వారీగా అందిన ఫిర్యాదులు:

శంషాబాద్ జోన్: 04
రాజేంద్రనగర్ జోన్: 02
చార్మినార్ జోన్: 03
గోల్కొండ జోన్: 00
ఖైరతాబాద్ జోన్: 02
సికింద్రాబాద్ జోన్: 01
ప్రధాన కార్యాలయం: 32
మొత్తం ఫిర్యాదులు: 44 అందినాయి.

## మహంకాళి అమ్మవారి బోనాల జాతర

సనత్ నగర్ ఆగస్టు 3 జన తెలంగాణ

అందరి సహకారం, కృషి తో మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా నిర్వహించుకున్నామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద బోనాల జాతర సందర్భంగా సేవలు అందించిన పలు శాఖల అధికారులు, వాలంటీర్లను శాలువాతో సత్కరించి డెక్కన్ మానవ సేవా సమితి శతాబ్ది ఉత్సవాల మెమేంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దర్శనం కోసం, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులకు ఏర్పాట్లు చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, భక్తులకు సేవలు అందించిన వాలంటీర్లు, రెండు రోజుల పాటు ఆలయం వద్దే ఉండి తమ మాధ్యమాల ద్వారా కవరేజ్ చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో +నవీజ, వాటర్ వర్క్స్, దేవాదాయ శాఖ, ఆలయ పండితులు, హెల్త్, ఎలెక్ట్రికల్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో పాటు డెక్కన్ మానవ సేవా సమితి సభ్యులు, నల్లగుట్ట మిత్ర మండలి, మక్తాల ఫౌండేషన్, పలువురు స్వచ్ఛంద వాలంటీర్లు ఉన్నారు. కార్యక్రమంలో డెక్కన్ మానవ సేవా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, నాయకులు కొండాపురం మహేష్ కుమార్ యాదవ్, కిషోర్, ఆనంద్ పాటిల్, రాం మోహన్ యాదవ్, అరుణ్ భట్, జయరాజ్, సత్యనారాయణ, చంద్ర ప్రకాష్ శర్మ, సమితి సభ్యులు కమల్ కుమార్, నర్సింగ రావు, హరిబాబు యాదవ్, రఘుమోహన్, నాయుడు, శశాంక్, అనురాగ్ తదితరులు ఉన్నారు.

## జలమండలిలో 11 మంది ఉద్యోగులు పదవీ విరమణ

హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ



జలమండలిలో పనిచేస్తున్న పదకొండు మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వారిని తేది 03.08.2026, సోమవారం రోజున ఖైరతాబాద్ లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం టీవీ సరస్వతిల పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 2.50 లక్షల విలువ బెల్లం పట్టివేత..

**హైదరాబాద్ నుంచి దేవరకొండ ప్రాంతానికి వెళ్తున్న వాహనాన్ని పట్టుకున్న ఎస్టిఎఫ్ బీ టీం. వాహనంతో పాటు ఇద్దరిపై కేసు నమోదు.**



హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ

హైదరాబాదు నుంచి వ్యాన్లో నాటు నాటు సారా తయారీ కోసం అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని, ఆలమును ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బీ టీం ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. వాహనంలో 2250 కేజీల బెల్లం, 250 కేజీల ఆదం ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బెల్లం ఆలం విలువ రూ. 2. 50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో పలుమార్లు బెల్లం రవాణా లో నిందితులుగా ఉన్న ఇద్దరు తిరిగి మరోసారి పట్టుబడ్డారు. ఈ కేసులో ఆంగోతు తరుణ్, పత్లావత్ లాల్ కృష్ణ అనే ఇద్దరు దేవరకొండ ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరిపై గతంలో పలు కేసులు జరిమానాలు ఉన్న సంఘటనలు కూడా ఉన్నాయి.

# తెలంగాణకు రేవంత్ అనే సన్నాసిని సీఎంగా పెట్టడమే క్రిమినల్ వేస్ట్. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ
తెలంగాణకు రేవంత్ అనే సన్నాసిని సీఎంగా పెట్టడమే క్రిమినల్ వేస్ట్. అని మండిపడ్డారు. యువతను కాంగ్రెస్, బీజేపీ మోసం చేసిందనీ ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. అని చట్ట సభల్లో పెట్టిన జాబ్ క్యాలెండర్ కూడా దిక్కు లేదు.ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ మోసం. అని రాష్ట్రంలో నిరుద్యోగులు నిర్వేదంలో ఉన్నారు. కాంగ్రెస్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ఏమైంది? డిప్యూటీ సీఎం ఇలాకాలో యువకుడు లేఖ రాసి ఆత్మహత్యయత్నం చేశాడనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ హామీ ఏమైందని యువకుడు ప్రశ్నించాడు. పిల్లలు ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నాడు? ఇంజినీర్లు క్రిమినల్ వేస్టు అని రేవంత్ చిల్లర మాటలు మాట్లాడుతున్నాడనీ మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా దాటలేదు. మీ చేతగాని అసమర్థ పాలనకు ఒక ఛార్జిషీట్ ఈ సూసైడ్ నోట్. ఆ పిల్లాడి సూసైడ్ నోట్ చూస్తే బాధ కలిగిందన్నారు. నిరుద్యోగులు దయచేసి బలవన్మరణాలకు పాల్పడవద్దు. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని తెలిపారు. దయచేసి తనువులు చాలించకండనీ విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలికినట్టుగా రాహుల్ పోజులు.మీ ముఖ్యమంత్రి ఇంజనీర్లను క్రిమినల్ వేస్ట్ అన్నాడన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై రాహుల్ ఉలకడు పలకడనీ రాహుల్కు, రేవంత్కు విద్యార్థుల ముందకొచ్చి మాట్లాడే దమ్ములేదు.ఇతర రాష్ట్రాల్లో లాఠీఛార్జీలు జరిగితే రాహుల్ పరిగెత్తుకొని పోతాడనీ ఆరోపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లాఠీఛార్జీలు జరిగితే మాత్రం రాడు. అని ఇంజనీర్లను క్రిమినల్ వేస్ట్ అంటే అందరం బాధపడ్డం. విదేశాల్లో పనిచేస్తున్న మన ఇంజనీర్లు క్రిమినల్ వేస్టా? రాహుల్ గాంధీ, రేవంత్ కలిసి ప్రకటించిన డిక్లరేషన్లు క్రిమినల్ వేస్ట్. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.వందల టీఎంసీల నీళ్లను సముద్రంలోకి వదలడం క్రిమినల్ వేస్ట్. అని రూ.200 కోట్లతో అందాల పోటీలు పెట్టడం క్రిమినల్ వేస్ట్. అని మెస్సీతో ఫుట్ బాల్ ఆటకు రూ.100 కోట్లు తగలేయడం క్రిమినల్ వేస్ట్. రేవంత్ ఏం చదివిండో డౌటే. నకల్ కొట్టి పాసైన బాపతే అయ్యింటుందన్నారు. మిస్టర్ రేవంత్.. నీ ఎలక్షన్ ఫామ్ నింపుగలుగుతవా? నీ జీవితంలో ఒక్క పోటీ పరీక్ష రాసినవా? అని ఎప్పుడైనా ఒక ఇంటర్వ్యూకు హాజరైనవా? మేం కష్టపడి చదివినం.. గొప్పగొప్ప యూనివర్సిటీల్లో చదివినం. అని పేర్కొన్నారు. గోడల మీద సున్నాలేసుకొని బతికినోడివి నువ్వు. అని నీకే అంతుంటే.. ఇంజనీర్లకు ఎంతుండాలి? హైదరాబాద్లో ఫ్లై ఓవర్లు కట్టిందెవరు? ఇంజనీర్లు కాదా? అని గుర్తు చేశారు ఎల్లంపల్లి నుంచి రివర్స్ పంపింగ్ చేస్తున్నది ఇంజనీర్లు కాదా? నువ్వు కూసునే కమాండ్ కంట్రోల్ సెంటర్ కట్టింది ఇంజనీర్లు కాదా? ఇంజీనర్లకు కట్టడం తెలుసు.. మీ పార్టీకి సమాధి కట్టడం కూడా తెలుసు. అని తెలిపారు. నిరుద్యోగుల తరపున రేవంత్, రాహుల్ను ప్రశ్నిస్తున్న. అని రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారు? రాహుల్, రేవంత్ ఎక్కడ చచ్చారు? అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నడపాల్సిందే. అని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల తరపున అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం. అని నిరుద్యోగులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని నా ప్రార్థన. విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకో. ముందు నీ చేతిలో ఉన్న పని చేయి అని సూచించారు. బీసీ రిజర్వేషన్లు మోడీ ఆపారని బుకాయిస్తున్నడు. నువ్వు చేసిన తీర్మానం.. చిత్తు కాగితం. అని మండిపడ్డారు. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా రేవంత్ వ్యాఖ్యలు. అని విద్యా హక్కు చట్టాన్ని తెచ్చింది సోనియా గాంధీ. అని గుర్తు చేశారు. మీరు తెచ్చిన చట్టాన్ని మీరే తుంగలో తొక్కుతారా? గురుకులాల్లో 150 మంది విద్యార్థులను చంపడం కాంగ్రెస్ సక్సెసా? ఎండ్రిన్ తాగి చావండని తిట్టడం సక్సెసా? అని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణలో టెక్ ఉద్యోగాలు తగ్గిపోయాయి. ఏడు వేల ఐటీ ఉద్యోగాలు పోయాయనీ ఎందుకు పోయాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్, విద్యా శాఖ అట్టర్ ఫ్లాప్. అని దుయ్యబట్టారు. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ అర్థం లేని మాటలు. జులై నెల అంతా గోదావరిలో నీళ్లు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నీళ్లు ఎత్తకుండా రైతాంగాన్ని ఎండబెట్టిన వేస్ట్, క్రిమినల్ గవర్నమెంట్ ఇది. నాలుగు టీఎంసీలు రాగానే.. హెలికాప్టర్ వేసుకొని వెళ్లి ఉత్తమ్ కుమార్ పోజులు కొట్టిండు. అని వ్యంగ్యంగా అన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు నీళ్లెలా వస్తున్నాయి? అని గాయత్రి పంప్ హౌస్, నందిమేడారం పంప్ హౌస్ నుంచి కాదా? కాళేశ్వరంపై ఉత్తమ్ కుమార్కు అవగాహన ఉందా? రైతులకు నీళ్లిచ్చే ఉద్దేశం కాంగ్రెస్కు లేదని రైతులకు అర్థమైంది. అని ధ్వజమెత్తారు. మంచి వర్షాలు పడాలని ఉజ్జయిని మహంకాళికి మొక్కుకున్నా. రేవంత్ ప్రతీ స్కీం వెనక స్కాం ఉంటది. మెట్రోను ఎందుకు టేకోవర్ చేశాడు? అని తెలిపారు. రూ.200 కోట్లు కొట్టేయడానికి రేవంత్, ఆయన సోదరుల స్కెచ్. బీఆర్ఎస్ పాలనలో మెట్రోను అడ్డుకున్నదే కాంగ్రెస్, బీజేపీ. అని లక్డీకాపూల్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు ట్రాఫిక్ ఉండదని అబద్ధం చెప్పారు. బీఆర్ఎస్ నాయకులను వేధింపులకు గురిచేస్తున్నారనీ మండిపడ్డారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్సిసి కెడట్లతో ఘనంగా హరితహారం



- చెట్లను పెంచడం ప్రాథమిక విధిలి
- చెట్లను పెంచడం ద్వారా కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టగలుగుతాం
- చెట్టు మానవాళికి గొప్ప వరం

కరీంనగర్ ఆగస్టు 3 జన తెలంగాణ
మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం కూడా ప్రతి క్యాడట్ల ప్రాథమిక బాధ్యతని,మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ఎన్సిసి క్యాడెట్లు ఆదర్శంగా నిలుస్తున్నారని, తెలుపుతూ క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యతలకు ప్రతీకమైన ఎన్సిసి క్యాడెట్లు హరితహారాన్ని విజయవంతం చేయాలని మరియు ప్రతి ఒక్కరికి చెట్ల పెంపకం గురించి సమాచారం ఇవ్వాలని గుర్తు చేస్తూ మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రతి క్యాడెట్ ప్రకృతిని కాపాడడం అంటే దేశాన్ని కాపాడమనే భావనతో ఎన్సీసీ కెడేట్లు సేవలందిస్తున్నారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు కొనియాడారు. హరితమే మన బలం – పర్యావరణమే మన సంపద, దేశభక్తితో పాటు ప్రకృతి భక్తిని కూడా పెంపొదిద్దాం అనే నినాదాలు చేసి ఆలోచింపచేశారు. చెట్లను పెంచడం వలన అనేక వనరులు మనకు కలుగుతాయని అభివృద్ధి చోటు చేసుకుంటుందని చెప్పారు కావున ప్రతి ఒక్కరు చెట్లను సంరక్షించాలని మరియు అభివృద్ధిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఎఎన్ఓ సందీప్ సింగ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# బీహార్ లోని బంకిపూర్‌లో బీజేపీ కంచుకోట బద్దలు...ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం - మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ
బీహార్‌లోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో బీజేపీకి ఎదురైన ఘోర పరాజయం దేశ రాజకీయాల్లో కీలక పరిణామమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సొంత నియోజకవర్గంగా పేరొందిన బంకిపూర్‌లో, బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ ఆ పార్టీ ఓటమిపాలవడం ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పుకు నిదర్శనమన్నారు. దశాబ్దాలుగా బీజేపీ కంచుకోటగా ఉన్న బంకిపూర్‌లో భారీ మెజారిటీతో జన్ సూరజ్ పార్టీ నేత ప్రశాంత్ కిషోర్ విజయం సాధించారని, ప్రజలు తమ తీర్పుతో బీజేపీ అహంకారానికి గట్టి సమాధానం చెప్పారని పేర్కొన్నారు.దేశంలో తమకు ఎదురే లేదని, ప్రజలు తమ వెంటే ఉన్నారని విర్రవీగుతున్న బీజేపీకి బంకిపూర్ ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా గుణపాఠం చెప్పారు. అధికార బలం, ప్రభుత్వ యంత్రాంగం, ప్రచార ఆర్భాటం ఎంత ఉన్నా ప్రజల తీర్పును ఎవరూ మార్చలేరని ఈ ఎన్నిక మరోసారి నిరూపించింది అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీజేపీకి పునాదులే కదిలిపోతున్నాయనే సంకేతాలను బంకిపూర్ ఉపఎన్నిక ఫలితం స్పష్టంగా వెల్లడించిందన్నారు. ప్రజల సమస్యలను విస్మరించి, అహంకారపూరిత పాలన కొనసాగిస్తే ప్రజలు సరైన సమయంలో తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా యువతలో పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలమవుతోందనే భావన ప్రజల్లో బలపడుతోందని తెలిపారు. బంకిపూర్‌లో వచ్చిన తీర్పు కేవలం ఒక నియోజకవర్గ ఎన్నికల ఫలితం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలనే ప్రజల సంకల్పానికి ప్రతీక అని మంత్రి అన్నారు. ప్రజల గొంతుకను అణచివేయాలని ప్రయత్నించే రాజకీయాలకు దేశ ప్రజలు తగిన సమయంలో సరైన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల తీర్పే అంతిమం. బంకిపూర్‌లో బీజేపీ కంచుకోట బద్దలవడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం. ఇదే ప్రజా చైతన్యం రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో మరింత పెద్ద మార్పుకు నాంది పలుకుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# నారాయణపేట, వనపర్తి జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష సమావేశం



- వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలి... వాకిటి శ్రీహరి
- ప్రతి రెండు గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ ఉండాలి..... వాకిటి శ్రీహరి
- నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫార్మర్లను దిమ్మెల పై ఉంచే ఏర్పాటు చేయాలి... వాకిటి శ్రీహరి
- విద్యుత్ సరఫరాలో మక్తల్ నియోజకవర్గం ఆదర్శంగా నిలవాలి..... వాకిటి శ్రీహరి

హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ
హైదరాబాద్ లోని మంత్రి గారి క్యాంపు కార్యాలయం లో ఈ రోజు నారాయణపేట, వనపర్తి జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం లో వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరాపై,గ్రామీణ ప్రాంతాల్లో వీధి దీపాల నిర్వహణపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు వ్యవసాయ అవసరాల కోసం నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. తాగు నీటికి, సాగునీటికి నాణ్యమైన 3 ఫేస్ విద్యుత్ ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లోని ప్రతీ రెండు గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ ను నిర్మించాలని మంత్రి ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నేలపై ఉన్న ట్రాన్స్ఫార్మర్లను దిమ్మపై ఉంచేలా స్పెషల్ డ్రైవ్ చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో వీధి విద్యుత్ దీపాలకు టైమర్లు అమర్చి సమయం ప్రకారం వెలిగేలా పర్యవేక్షణ చేపట్టాలని, పనిచేయని దీపాలను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లను తాకుతూ వెళ్లిన కరెంటు లైన్లను షిఫ్టింగ్ చేయాలన్నారు.రోడ్లకు అడ్డంగా ఉన్న కరెంటు పోల్ లను మార్చివేయాలని సూచించారు. ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తకుండా వేగంగా పరిష్కరించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. తగినంత సిబ్బందిని నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని బడులకు విద్యుత్ లో ఏలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా సప్లై చేయాలన్నారు. అన్ని మతాల స్మశాన వాటికల్లో విద్యుత్ దీపాలు తప్పనిసరి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇన్ని ఏండ్లు మక్తల్ ను ఎవ్వరూ పట్టించుకోలేదని, విద్యుత్ సరఫరాలో మక్తల్ నియోజకవర్గం ఆదర్శంగా ఉండాలని మంత్రి తెలియజేశారు. ఈ సమావేశంలో ఇరు జిల్లాల విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొని జిల్లాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితి, చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రికి వివరించారు.

# క్రెడిట్ లేని వ్యక్తి వైఎస్ జగన్

**ఆయన క్రెడిట్ అంతా కత్తులూ..కటార్లే**
**విమర్శలు గుప్పించిన మంత్రి సంధ్యారాణి**

అమరావతి,ఆగస్ట్3: వైకాపాలోని కొందరు నేతలు ప్రజలకు నీతులు చెబుతున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎద్దేవా చేశారు. నేరాలు చేసిన నేతలు ఎక్కడున్నా తీసుకొచ్చి శిక్షిస్తామన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయంపై వైకాపా నేతల వ్యాఖ్యలు సరికాదన్నారు. మేం చేసిన పనులను జగన్ క్రెడిట్ చోరీ చేస్తున్నారు. ఆయనకు క్రెడిటే లేదు.. చోరీ ఎక్కడిది. క్రెడిట్ అనే పదం జగన్‌కు వర్తించదు. ఆయన క్రెడిట్ అంటే.. నాలుగు కత్తులు, నాలుగు గొడ్డళ్లు. హత్యలు చేసినవాళ్లని వెనకేసుకుని రావడం, బూతులు మాట్లాడిన వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వడమే ఆయనకు తెలుసు. శస్త్రచికిత్స చేయించుకున్న సొంత చెల్లినే పరామర్శించలేదు. నేరాలు చేసి జైళ్లలో ఉన్నవారిని మాత్రం జగన్ పరామర్శిస్తున్నారని సంధ్యారాణి విమర్శించారు. ఇదిలావుంటే జగన్ మోహన్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులంతా భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి సంబంధించి క్రెడిట్ చోరీ చేస్తున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. విశాఖపట్నంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా మంచి ఇన్వెస్ట్‌మెంట్, పేరువచ్చే కార్యక్రమం జరిగితే.. వెంటనే వైకాపా పార్టీ ట్వీట్ చేయడం, జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడటమో గానీ చేస్తారని అన్నారు. అది కూడా మాదే. మేము తెచ్చిందే, మా ఖాతాలోకే అనే కొత్త సంప్రదాయాన్ని తీసుకొస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.

# మోడీ--షాలకు ఇక ఇంటి దారే...

**బంకిపూర్ ఉప ఎన్నిక తీర్పు బీజేపీ అహంకారానికి గట్టి దెబ్బ..**
**మధ్యప్రదేశ్ లోని దతియ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ప్రజాస్వామిక విజయం**
**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.**

హైదరాబాద్ ఆగస్టు 3 జన తెలంగాణ
బీహార్‌లోని బంకిపూర్ ఉప ఎన్నిక ఫలితం కేవలం ఒక నియోజకవర్గానికి పరిమితం కాదన్నారు
ఇది దేశ రాజకీయాల్లో ఒక కీలక మార్పు నాకు సంకేతం. అని కేంద్రంలోనూ, బీహార్‌లోనూ అధికారంలో ఉన్న బీజేపీ నియంతృత్వ విధానాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు..బంకిపూర్ సాధారణ శాసనసభ స్థానం కాదు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ రాజ్యసభకు వెళ్లడంతో రాజీనామా చేసిన నియోజకవర్గం. అని వెల్లడించారు. దాదాపు మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం ప్రజల తీర్పుతో చేజారడం అధికార అహంకారానికి ఎదురుదెబ్బ. ప్రజల తీర్పు స్పష్టంగా చెబుతోంది. అధికార దుర్వినియోగం, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల ఇబ్బందులు, సామాజిక విభజన రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎంత బలమైన రాజకీయ కోట అయినా ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని బంకింపూర్ మరోసారి నిరూపించింది.
బీజేపీ అగ్ర నాయకత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ స్థానంలో ఎదురైన పరాజయం దేశవ్యాప్తంగా రాజకీయ సందేశాన్ని ఇస్తోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలవాలంటే ప్రచారం కాదు, పాలనలో ఫలితాలు చూపాల్సిందేనని ఈ తీర్పు చెబుతోందనీ
దేశ ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు వస్తున్నారు.
ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందన్నారు రాబోయే కాలంలో దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని ఈ ఫలితం కలిగిస్తోంది.
బంకింపూర్ ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు. అని పేర్కొన్నారు
ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం ఎప్పుడూ ప్రజలదే...
అలాగే మధ్యప్రదేశ్ లో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికి ఉప ఎన్నికల్లో దతియా సీట్ కాంగ్రెస్ దక్కించుకోవడం ప్రజాస్వామిక విజయం అని తెలిపారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మంగళవారం ఆగస్టు 04, 2026

# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉద్యమం ఉధృతం.

- అర్హులందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డుల కోసం పోరాటం.
- అధికారులు,ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు.. అన్ని నియోజకవర్గాల్లో కమిటీల ఏర్పాటు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు అందే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ నిర్ణయించింది. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన సోమవారం సదాశివపేటలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, యూనియన్ భవనం ఏర్పాటు అంశాలపై అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలుసమర్పించాలనినిర్ణయించారు.అలాగే



సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట,నారాయణఖేడ్,జోగిపేట,పటాన్‌చెరునియోజక వర్గాల్లో యూనియన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, హత్నూరులో కూడా త్వరలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లుప్రకటించారు.జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, మిగిలిన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. కేబుల్ టీవీ జర్నలిస్టులకు ఒక యూనిట్ అక్రిడేషన్ కార్డు తక్షణమే మంజూరు చేయాలని కోరింది.రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని, క్రమశిక్షణతో పనిచేస్తూ ఐక్యతను కాపాడాలని సూచించారు. “మన ఐక్యతే మన బలం” అని అన్నారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐక్య ఉద్యమాల ద్వారానే జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా మహాసభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. అనిల్ కుమార్ మాట్లాడుతూ కష్టపడితే గుర్తింపు తప్పక వస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్, ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి లక్ష్మణ్, రాష్ట్ర నాయకుడు బాసిత్, ఐజేయూ సభ్యుడు సిద్ధన్న పాటిల్, సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మతీన్, సత్యనారాయణ రెడ్డి, కిషోర్ మల్లేశం, సంయుక్త కార్యదర్శులు ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు విల్సన్, ఆంజనేయులు, ఉల్వల రాజు, జర్నలిస్టులు నరేష్, విశ్వనాథ్, జయరాములు, లింగం, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది - సీతక్క



ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన మండల కాంగ్రెస్ సమావేశనికి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ ధన్నసరి సీతక్క హాజరయ్యారు ఈ సందర్భంగా మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు తిప్పర్తి శ్రీధర్ సీతక్కను కలిసి ఎస్సీ విభాగం జిల్లా కమిటీల ఏర్పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురించి సీతక్కతో చర్చించారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దళితులను కాంగ్రెస్ పార్టీ ని వేరు చేసి చూడలేము అని దళిత సామాజిక వర్గం ఎల్లప్పుడు కాంగ్రెస్ వైపు ఉంటుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని దళిత వాడల్లో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో జరగబోయే ఎస్సీ విభాగం పదవుల ప్రమాణ స్వీకారానికి తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం పార్టీ మండల బాధ్యులు అయిత అనిల్ కుమార్,చెన్నూరి మహేందర్,సత్యం,వీరస్వామి తదితరులు ఉన్నారు

# ఐఐటీ హైదరాబాద్‌లో ‘అనుగ్యాన్’ ప్రారంభం



- భారతదేశపు తొలి పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్య అణు సాంకేతిక శిక్షణ కార్యక్రమం



భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (ఐఐటీ–హైదరాబాద్) మరియు క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CEEPL) సంయుక్తంగా భారతదేశపు తొలి పరిశ్రమ–-విద్యాసంస్థల భాగస్వామ్యఅణుసాంకేతిక శిక్షణకార్యక్రమమైనలి‘అనుగ్యాన్ -- న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (NTOP)’ను సోమవారంప్రారంభించాయి. దేశంలో వేగంగా విస్తరిస్తున్న పౌర అణుశక్తి రంగానికిఅవసరమైననైపుణ్యవంతులైన ఇంజినీర్లను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.మూడు నెలల పూర్తిస్థాయి రెసిడెన్షియల్ కోర్సుగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రియాక్టర్ ఫిజిక్స్, థర్మల్ హైడ్రాలిక్స్, రేడియేషన్ షీల్డింగ్, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు (SMRs), అణు భద్రత, క్వాలిటీ అష్యూరెన్స్, ఇంజినీరింగ్ డిజైన్, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (AERB) నిబంధనల అనుసరణ, సిమ్యులేటర్ ఆధారిత శిక్షణ వంటి అంశాలనుబోధించనున్నారు.భారత ప్రభుత్వం 2047 నాటికి దేశ అణుశక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న సుమారు 8.8 గిగావాట్ల (GWe) నుంచి **100 గిగావాట్ల (GWe)*Â£ పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ఆ అవసరాలకు అనుగుణంగా విధుల్లో వెంటనే చేరగల నిపుణులను తయారు చేయడానికి ఈ కార్యక్రమాన్నిరూపొందించారు.ఈ కోర్సు ద్వారా ఇంజినీరింగ్ పట్టభద్రులు, ఉద్యోగంలో ఉన్న నిపుణులు, ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, ఈపీసీ సంస్థలు, పారిశ్రామిక పరికరాల తయారీదారులు అణుశక్తి రంగానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఐఐటీ హైదరాబాద్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ సంయుక్త ధ్రువీకరణ పత్రాన్ని అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, దేశ స్వచ్ఛ ఇంధన లక్ష్యాల సాధనలో నైపుణ్య మానవ వనరుల తయారీ అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యా నైపుణ్యాన్ని పరిశ్రమ అనుభవంతో సమన్వయం చేస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఇంజినీర్లను తీర్చిదిద్దడమే ‘అనుగ్యాన్’ లక్ష్యమని తెలిపారు.క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ న్యూక్లియర్ విభాగం అధ్యక్షుడు కమోడోర్ (రిటైర్డ్) ఆర్.డి. మానే మాట్లాడుతూ, అణుశక్తి రంగంలో నాణ్యత ప్రమాణాలు, నియంత్రణ నిబంధనల అనుసరణ, ఆధునిక ఇంజినీరింగ్ నైపుణ్యాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తేలియాడే అణు విద్యుత్ కేంద్రాల వంటి భవిష్యత్ సాంకేతికతలకు సిద్ధమైన ఇంజినీర్లను తయారు చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమనితెలిపారు.ఫ్రాన్స్‌లో జరిగిన భారత్ ఇన్నోవేట్--2026 సందర్భంగా ఐఐటీ హైదరాబాద్, డస్సాల్ట్ సిస్టమ్స్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఆధారంగా సెంటర్ ఆఫ్ డిజైన్ ఎక్సలెన్స్ ఇన్ న్యూక్లియర్ ఇంజినీరింగ్ (CODENE) స్థాపనకు కూడా ఈ కార్యక్రమం బాటలువేస్తోంది.దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమల నుంచి ఎంపికైన అభ్యర్థులతో ‘అనుగ్యాన్’ తొలి బ్యాచ్ ఆగస్టు 3న ప్రారంభమైంది. ఈ కార్యక్రమం భారత అణుశక్తి రంగానికి స్వదేశీ నైపుణ్య మానవ వనరులను అందించడంలో, దేశ ఇంధన భద్రత, సాంకేతిక స్వావలంబన, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించనుంది.

## మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ షేక్ షఫీకి గురువు ఘన సత్కారం.



సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నియమితులైన హాఫీజ్ షేక్ షఫీని ఆయన గురువు, కెనడాలోని ఎడ్మంటన్ నగరానికి చెందిన అల్ ఫజర్ ఇస్లామిక్ సెంటర్ అధ్యక్షుడు,మస్జిద్–ఎ–కుబా ఇమామ్ ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్ ఫారూఖ్ శాలువాతోసత్కరించిహృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్ ఫారూఖ్ మాట్లాడుతూ, హాఫీజ్ షేక్ షఫీ వైస్ చైర్మన్ పదవికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. సమాజానికిఅంకితభావంతో అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ బాధ్యత దక్కిందని పేర్కొన్నారు. అల్లాహ్ కరుణతో ఆయన ఈ బాధ్యతలను న్యాయంగా, నిష్పాక్షికంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని దువా చేశారు. నాయకత్వంలో నిజాయితీ, నిర్ణయాల్లో దృఢత్వం, సేవలో అంకితభావంతో మున్సిపాలిటీ అభివృద్ధికి, సమాజంలో ఐక్యత, శ్రేయస్సు నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.హాఫీజ్ షేక్ షఫీ మాట్లాడుతూ, తన గురువు నుంచి అందిన ఆశీస్సులు, అభినందనలు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు. గురువు మార్గదర్శకత్వం తన ప్రజాసేవా ప్రయాణానికి మరింత ప్రేరణనిచ్చిందని అన్నారు. ప్రజల విశ్వాసాన్నినిలబెట్టుకుంటూ పారదర్శకంగా, న్యాయబద్ధంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. గురువుల ఆశీస్సులు, పెద్దల సలహాలు తనకు ఎల్లప్పుడూ దిక్సూచిగా ఉంటాయని పేర్కొంటూ, జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రహీమ్, హాజీ సాహెబ్, నూమాన్, షహీద్, రఫీక్ ఖాన్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



ఆషాఢ మాసం సందర్భంగా కంది మండలం బేగంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉమా సాయిగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలునిర్వహించారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ , మహిళలు, యువకులు, ఎమ్మెల్యేతో సెల్ఫీలు, ఫోటోలు దిగుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్ల నడుమసంప్రదాయబద్ధంగా బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. ఈ ఉత్సవాలకు బేగంపేట గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల పండుగను ఘనంగా నిర్వహించే గ్రామం బేగంపేట అని మీరా పేర్కొన్నారు .అమ్మవారి కృపతో ప్రజలు అందరూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చింత సాయినాథ్, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, కృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి, శంకర్ గౌడ్, రాజేందర్ నాయక్, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం

- ఇంటి స్థలం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కోసం ఉద్యమం కొనసాగుతుంది: ఎం.ఏ.కే. ఫైసల్

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీఎస్‌యూడబ్ల్యూజే–-ఐజేయూ) రాజీలేని పోరాటం కొనసాగిస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడిటేషన్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని సంక్షేమ హక్కులు సాధించే వరకు సంఘం ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.సోమవారం సదాశివపేటలో నిర్వహించినటీఎస్‌యూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ తొలి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫైసల్ మాట్లాడుతూ, సంఘంలో పదవి అనేది గౌరవ సూచిక మాత్రమే కాకుండా సభ్యులు అప్పగించిన బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకే భవిష్యత్తులో మరింత గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండాసంఘప్రయోజనాల కోసం పనిచేసే వారే నిజమైననాయకులని, సేవా దృక్పథం, నిబద్ధత, పారదర్శకతతో పనిచేసిన వారిని సంఘం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.జర్నలిస్టుల హెల్త్ కార్డుల జారీ, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, పెండింగ్ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్లేందుకు రాష్ట్ర నాయకత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం అన్ని స్థాయిల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.జిల్లా శాఖ మరింత బలోపేతం కావాలంటే ప్రతి సభ్యుడు సంఘ కార్యక్రమాల్లో చురుకుగాపాల్గొనాలని,జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన వేగవంతమవుతుందని ఆయన పిలుపునిచ్చారు.సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 'ఒక్కడు' సినిమాకి మహేష్ బాబు కరెక్ట్, 'వర్షం'కి ప్రభాస్ కరెక్ట్, 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా'కి సిద్దార్థ్ కరెక్ట్, 'మనసంతా నువ్వే'కి ఉదయ్ కిరణ్ కరెక్ట్, 'అగధ' మూవీకి ఇందులో నటించిన వారంతా కరెక్ట్ - 'అగధ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎం.ఎస్. రాజు

**నా శ్వాస ఉన్నంత వరకు సినిమాలు తీస్తూనే ఉంటాను - 'అగధ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎం.ఎస్. రాజు**

**'అగధ'లో అద్భుతమైన కథతో పాటు స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుంది - ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎం.ఎస్. రాజు**

జన తెలంగాణ సినిమా

శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రం 'అగధ'. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాని ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేబోతోన్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు డా. కెవిఎల్ఎన్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ .. "అగధ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. అజయ్ గారు, కాశీ విశాలాక్షి గారు ఈ ప్రయాణంలో నాకెంతో సపోర్ట్ చేశారు. 'ఆరిజిన్ ఆఫ్ అగధ' కూడా చాలా వైరల్ అయింది. మున్ముందు ఈవెంట్లలో టీం అందరికీ గురించి చెబుతాను. ఆగస్ట్ 14న 'అగధ' రిలీజ్ కాబోతోంది. అది నాకు మంచి డేట్ అనిపిస్తోంది. ఆ డేట్‌కి వచ్చే ప్రతీ సినిమా హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మంచి కంటెంట్‌తో వచ్చే ప్రతీ చిత్రాన్ని ఆడియెన్స్ ఆదరిస్తారు. 'అగధ' సినిమాని అంత సులభంగా తెరకెక్కించలేరు. వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ వంటివి ఎక్కువగా ఉన్న ఈ మూవీని ఏడాదిలోనే పూర్తి చేశాం. రాకేష్ ఈ మూవీకి అద్భుతమైన స్కోర్ ఇచ్చారు. పూర్తిగా భక్తిరస చిత్రాన్ని తీసినా కష్టమే అవుతుంది.





యూత్, జెన్ జీ ఆడియెన్స్‌ని ఆకట్టుకునే అన్ని రకాల అంశాల్ని ఇందులో పొందుపర్చాం. నాకు రిటైర్ అవ్వడం అనేది ఇష్టం ఉండదు. నా శ్వాస ఉన్నంత వరకు సినిమాలు తీస్తూనే ఉంటాను. కథకి ఎవరు నప్పుతారు అన్నది మాత్రమే చూసి.. ఆర్టిస్టుల్ని సెలెక్ట్ చేసుకుంటాను. 'అగధ' కోసం అద్భుతమైన ఆర్టిస్టుల్ని తీసుకున్నాను. ఇంతకు ముందు నేను చేయని కథల్ని ఇప్పుడు ట్రై చేయాలని అనుకుంటున్నాను. చిన్నప్పుడు నాకు గాలి సోకిందని కొన్ని రోజులు స్కూల్ కూడా మాన్పించారు. ఆ సంఘటన నా మదిలో అలా ఉండిపోయింది. అది కూడా ఈ 'అగధ' చేయడానికి ఒక కారణం. అందరూ మా సినిమాను ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఎక్కువ స్క్రీన్‌లలో మూవీని రిలీజ్ చేయబోతోన్నాం. మాకు మంచి ఓపెనింగ్స్ వస్తాయని నమ్ముతున్నాను. అన్ని భాషల్లో డబ్బింగ్ రెడీ చేసి పెట్టాం. కానీ ముందు తెలుగు మీద ఫోకస్ పెట్టమని అంతా సలహా ఇచ్చారు. అందుకే అన్ని చోట్లకు వెళ్లి హడావిడిగా ప్రమోషన్స్ చేయడం లేదు. ముందు మా మూవీ గురించి ఇక్కడి ఆడియెన్స్ మాట్లాడాలి. కొన్ని స్క్రీన్‌లలోనే వేద్దామని ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ అన్నారు. అతనికి పూర్తి చిత్రాన్ని చూపించాను. దాంతో ఓవర్సీస్‌లో ఆయనే భారీ ఎత్తున రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు. 'ఒక్కడు' సినిమాకి మహేష్ బాబు కరెక్ట్, 'వర్షం'కి ప్రభాస్ కరెక్ట్, 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా'కి సిద్ధార్థ్ కరెక్ట్, 'మనసంతా నువ్వే'కి ఉదయ్ కిరణ్ కరెక్ట్, 'అగధ' మూవీకి ఇందులో నటించిన వారంతా కరెక్ట్. శ్రవణ్, కామాక్షి, జోవికా, ఉల్కా అందరూ అద్భుతంగా నటించారు. 'అగధ'లో అద్భుతమైన కథతో పాటు స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుంది. ప్రతీ రోజూ ఉదయం మూడు గంటలకు నిద్ర లేచి స్క్రిప్ట్ రాసేవాడ్ని. ఆ కష్టమే మంచి ఫలితాన్ని ఇస్తుందని నమ్ముతున్నాను' అని అన్నారు.

కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ .. 'డిఫరెంట్ కారెక్టర్స్‌ను పోషించాలని ప్రతీ నటికి ఉంటుంది. 'పొలిమేర' తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర నాకు లభించలేదు. కానీ రాజు గారు ఈ 'అగధ' కథ, అందులో నా పాత్రను చెప్పిన తర్వాత ఆశ్చర్యపోయాను. నటిగా మళ్లీ నన్ను నేను ప్రూవ్ చేసుకోవడానికి చక్కటి అవకాశం లభించింది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన రాజు గారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను. నేను ప్రతీ సినిమాకి కష్టపడి ప్రమోషన్స్ చేస్తుంటాను. 'అగధ'కి కూడా అదే స్థాయిలో ప్రమోషన్ చేస్తున్నాను. నేను చేసే ప్రతీ సినిమాకి, అందులోని పాత్రకు వ్యత్యాసం ఉండేలా చూసుకుంటాను. నటిగా నాకు డిఫరెంట్ పాత్రలు వస్తుండటం నా అదృష్టం అనే చెప్పాలి. 'అగధ' వల్ల నాలో ఎంతో మార్పు వచ్చింది. ఇంతకు ముందు కంటే కామ్ అయ్యాను. స్పిరిట్యువల్‌గా మారిపోయాను. ఆగస్ట్ 14న 'అగధ' అంటే ఏంటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు.

శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ .. "అగధ' జర్నీ నాకెంతో ప్రత్యేకం. నేను ఎప్పుడూ సింపుల్ సినిమాల్ని చేయలేదు. రాజు గారి మీద నాకు నమ్మకం ఉంది. ఆయన్నుంచి మేం ఎంతో నేర్చుకున్నాం. 'డర్టీ హరి' తర్వాత 'అగధ'లో నాకు మంచి పాత్రను ఇచ్చారు. ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటాను' అని అన్నారు.

కాశీ విశాలాక్షి మాట్లాడుతూ .. "అగధ' చిత్రీకరణ సమయంలో నేను కూడా సెట్‌కి వెళ్లాను. ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. ఇప్పటి వరకు రాజు గారు అంటే 'దేవీ', 'వర్షం' అని అంటున్నారు కదా.. 'అగధ' తర్వాత.. 'అగధ' రాజు అని అంటారు. ఆయన కథ చెప్పిన దాని కంటే అద్భుతంగా తెరకెక్కించారు. మళ్లీ ఆయనతోనే సినిమాని చేయబోతోన్నాం' అని అన్నారు.

ఉల్కా గుప్తా మాట్లాడుతూ .. 'రాజు గారు చెప్పిన 'అగధ' కథ నాకు ఎంతో నచ్చింది. పదేళ్ల తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుండటం ఆనందంగా ఉంది. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన రాజు గారికి థాంక్స్. నా కెరీర్‌లో 'అగధ' ఓ మైల్ స్టోన్‌గా నిలుస్తుంది' అని అన్నారు.

జోవికా విజయ్ కుమార్ మాట్లాడుతూ .. 'మాకు రాజు గారు ఫ్యామిలీ మెంబర్‌లా ఉంటారు. ప్రతీ సీన్‌ను ఎంతో గొప్పగా వివరిస్తారు. ఆయనకు గొప్ప విజన్ ఉంటుంది. ఆర్టిస్టులకు అర్థమయ్యేలా సీన్‌ను చెబుతారు. ఆయనతో నా మొదటి సినిమాని చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇలాంటి ఓ డిఫరెంట్ పాత్ర నా కెరీర్ ఆరంభంలోనే రావడం, పైగా అమ్మతో కలిసి నటించడం నా అదృష్టం' అని అన్నారు.

నటీనటులు : కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు , రోషన్, శ్రేయరాణి రెడ్డి తదితరులు

సాంకేతిక బృందం:

రచయిత, దర్శకుడు: ఎం. ఎస్. రాజు

నిర్మాత: కాశీ విశాలాక్షి బలుసు

బ్యానర్: శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్

సంగీత దర్శకుడు: రాకేష్ వెంకటాపురం

సినిమాటోగ్రఫీ: నాని చమిడిశెట్టి

ఎడిటర్: జునైద్ సిద్ధిఖీ

ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నాయర్

అదనపు స్క్రీన్ ప్లే: చైతన్య వేగి

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్ వి ఎన్ సుబ్బరాజు

# 50 రోజుల విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న 'ఎల్‌జీబీటీ -- ఏ లీగల్ బ్యాటిల్' చిత్ర బృందం

**లిఎల్‌జీబీటీ పార్ట్-2కు తెలంగాణ ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం - -**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

జన తెలంగాణ సినిమా

సామాజిక అంశాన్ని హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'ఎల్‌జీబీటీ -- ఏ లీగల్ బ్యాటిల్' చిత్రం విజయవంతంగా 50 రోజుల ప్రదర్శన పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర యూనిట్ ఘనంగా విజయోత్సవ సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులతో పాటు పలువురు ప్రముఖులు హాజరై చిత్ర బృందాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఈ సమాజంలో ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా గౌరవప్రదమైన జీవితం ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన అని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రాధాన్యం కల్పిస్తోందని తెలిపారు. సమాజంలో అందరితో సమాన హక్కులు, అవకాశాలతో వారు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే ఈ చిత్రం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తోందని కొనియాడుతూ, 'ఎల్‌జీబీటీ -- ఏ లీగల్ బ్యాటిల్ పార్ట్-2' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.

ఈ సందర్భంగా దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రేక్షకులు తమ చిత్రాన్ని విశేషంగా ఆదరించి 50 రోజుల విజయాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ చిత్రం ద్వారా ప్రతి మనిషిని గౌరవించే భావన సమాజంలో పెరగాలని తాము కోరుకున్నామని, ప్రేక్షకులు ఆ సందేశాన్ని ఆదరించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌బీ శ్రీరామ్ మాట్లాడుతూ... ఈ చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమైందని, ఇందులో నటించడం గర్వంగా ఉందన్నారు. 50 రోజుల విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని, ప్రేక్షకుల ప్రేమకు ధన్యవాదాలు తెలిపారు.

చిత్రంలో తండ్రి పాత్రలో నటించిన ఆనంద్ చక్రపాణి మాట్లాడుతూ... ఇలాంటి మంచి సందేశాత్మక చిత్రంలో భాగమవడం సంతోషంగా ఉందని, 50 రోజుల విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.

నటి హిమ మాట్లాడుతూ... తన సినీ జీవితంలో ఈ 50 రోజుల




వేడుక ఎప్పటికీ గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకమని, ప్రేక్షకులకు మరియు చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డిని అభినందిస్తూ, ఆయన నుంచి మరిన్ని మంచి సందేశాత్మక చిత్రాలు రావాలని ఆకాంక్షించారు.

గ్రేడియంట్ ఇన్ఫోటైన్మెంట్ లిమిటెడ్ కంపెనీ అధినేత చిత్ర సమర్పకుడిగా విమల్ రాజ్ మాథుర్ ఈ చిత్రాన్ని హిందీ లోకి అనువాద కార్యక్రమాలు ప్రారంభించామని త్వరలో చిత్రం ద్వితీయ భాగాన్ని తమ బ్యానర్ పై సమర్పిస్తున్నామని తెలియచేసారు.

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి ఈ చిత్రంలో నటించిన ట్రాన్జెండర్ కళాకారులకు మరిన్ని చిత్రాలలో అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు చెందిన దాసు ట్రాన్సజెండర్ వ్యక్తులు పట్ల ఈ చిత్రం చాలా అవగాహన పెంచిందని తెలిపారు. క్వీర్ బందు వ్యవస్థాపకురాలు ముకుంద మాల ఏ చిత్రానికి సహాయం అందించిన విద్యాసంస్థలకి , వివిధ స్వచంద సంస్థలకి ధన్యవాదాలు తెలిపారు. సందీప్ జైన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఒక చిత్రం ఈ తరహాలో నిర్మించడానికి టీమ్ కి తమ సహకారం అందిస్తానని తెలిపారు.

చిత్రం లో నటించిన సోనా రాథోడ్, విష్ణు తేజ రమణ, టీ వీ రామన్, వంశీ , సాంకేతిక నిపుణులు ప్రతాప్ రెడ్డి, నాగరాజు, తేజ , సాయి ప్రసాద్, కోటి, డిస్ట్రిబ్యూటర్ బి బాపిరాజు పాల్గొన్నారు అజయ్ అగర్వాల్, దర్శకులు వీ యెన్ ఆదిత్య , చిన్ని కృష్ణ , షేక్ ఆమన్ తదితరులు చిత్ర బృందాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

చివరగా చిత్ర బృందం 50 రోజుల విజయానికి కారణమైన ప్రేక్షకులకు, మీడియాకు మరియు తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# అస్సాం వరద బాధితులకు అండగా నందమూరి బసవరామ తారకం ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్.. సహాయం చేయాలని అభిమానులకు పిలుపు

జన తెలంగాణ సినిమా

అస్సాంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా పరిస్థితి తీవ్రంగా మారింది. వరదల వల్ల ఇప్పటివరకు 75 మంది మృతి చెందగా, 7 జిల్లాల్లో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆహారం, తాగునీరు, మందులు వంటి కనీస అవసరాలు కూడా అందక వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో వరద బాధితులకు సహాయం అందించేందుకు నందమూరి బసవరామ తారకం ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. బాధితుల కోసం బట్టలు, దుప్పట్లు, చెప్పులు, డ్రై ఫుడ్స్, బియ్యం, తాగునీరు, సానిటరీ ప్యాక్స్ వంటి నిత్యావసర వస్తువులను అందించి తమ వంతు సహాయం చేయాలని అభిమానులు, ప్రజలకు ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. ఈ సహాయ కార్యక్రమంలో నందమూరి మోహన రూప, తుమ్మల ప్రసన్న కుమార్, చీదీఖ ఫ్యాన్ అనంతపురం జగన్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. అదే విధంగా బాలయ్య యువసేన అట్లూరి దీపక్, సత్తార్, చెరుకూరి రవి, మార్ని పవన్, పొట్లూరి రామకృష్ణ, పొట్లూరి రాజేష్, వినయ్ చావా, కొమ్మ విక్రం, కర్నాటి కొండల్ రావు, మదన్ మోహన్, గోపి కృష్ణ కాకర్ల, శ్రీనివాస్ కొల్లూరి, హరేంద్ర బాబు, మణిదీప్, గౌతం, సాయి తదితరులు పాల్గొని సహాయ సామగ్రి సేకరణ కార్యక్రమం చేశారు. హైదరాబాద్‌లోని జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. ప్రజలు అనూహ్యంగా స్పందించడంతో వివిధ ప్రాంతాల నుండి ఫోన్లు వస్తూ అద్భుతమైన ఈ సేవా కార్యక్రమం




నడుస్తుంది. అస్సాం వరద బాధితుల కోసం ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నందమూరి బసవరామ తారకం ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమ వంతు సాయంగా నిలిచారు. ఇంత గొప్ప సేవను నందమూరి బసవరామ తారకం ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్నందుకు ఆనందంగా ఉందని నందమూరి మోహన రూపా గారు తెలిపారు.

# దేవుడే నాకు బలవంతంగా రెస్ట్ ఇచ్చినట్లుంది: రష్మిక

ప్రముఖ నటి రష్మిక 'మైసా'(వీఎఝు) చిత్రీకరణ సమయంలో గాయపడి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తన ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఆమె పోస్టు పెట్టారు. గాయం కారణంగా తనకు నొప్పిగా ఉందని, అయితే అది భరించలేనంత స్థాయిలో లేదని రష్మిక పేర్కొన్నారు. అభిమానులు ఆందోళన చెందొద్దని విజ్ఞప్తి చేశారు.

'హాయ్.. గాయాలు తగిలినప్పుడు నిజంగానే ఇబ్బందికరంగా ఉంటుంది. నేను గాయపడిన విషయం ఎవ్వరికీ తెలియకూడదనుకున్నాను, కానీ ఏం చేస్తాం? కొన్ని రోజులుగా నేను మీకు కనిపించకుండాపోయాను. అందుకు సారీ. నాకు ఇది వరుసగా మూడో గాయం. నేను నా శరీరాన్ని ఓ యంత్రంలా కాకుండా, మనిషి దేహంలా చూడటం నేర్చుకోవాలి' అని రష్మిక పేర్కొన్నారు.

నా గాయం ఎలాంటిదంటే..

'ఇంతకీ నా గాయం ఎలాంటిదో మీకు వివరించాలంటే, కాసేపు నేను బయాలజీ టీచర్ అవతారం ఎత్తాలేమో. మన హిప్(నడుము భాగం) ఇరువైపులా నాలుగు టెండన్లు ఉంటాయి. అవి హిప్ భాగాన్ని, కాళ్లను కలిపి ఉంచుతాయి. అయితే నా హిప్ కుడివైపున ఉన్న ఓ టెండన్ విడిపోయిందట. అది మళ్లీ అతుక్కున్న తరువాతే బాగా నడవగలను. నాకు నేనుగా ఎప్పుడూ లీవ్ తీసుకోనని తెలిసి, దేవుడే ఇలా బలవంతంగా రెస్ట్ ఇచ్చాడేమో అనిపిస్తోంది. అయితే నేనేమీ దీనిపై ఫిర్యాదు చేయడం లేదు. ఈ విశ్రాంత సమయాన్ని బాగా ఆస్వాదిస్తున్నాను. బోర్ కొట్టకుండా పజిల్స్ పరిష్కరిస్తున్నాను. అందులో నాకు ఇంత నైపుణ్యముందని ఇప్పటిదాకా నాకే తెలియదు. అయితే రన్నింగ్, ఎక్సర్‌సైజ్‌లు చేసే పరిస్థితి లేకపోవడం వల్ల బరువు పెరుగుతానేమో అని భయంగా ఉంది. ఖాళీ దొరికింది కదా అని ఫుడ్ బాగా లాగిస్తున్నాను. ముఖ్యంగా స్వీట్లు కనిపిస్తే డెజర్ట్ మాన్‌స్టర్ అయిపోతాను. మీరెవ్వరూ ఆందోళన చెందకండి. లవ్ యూ ఆల్' అని రష్మిక అభిమాలనుద్దేశించి తన పోస్టులో పేర్కొన్నారు.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775